# 01 September 2018 Current Affairs

## ఖాట్మండులో నాలుగో బిమ్స్‌టెక్ సదస్సు - International

ఉగ్రవాదం సహా వేళ్లూనుకున్న వ్యవస్థీకృత నేరవ్యవస్థ ప్రపంచ శాంతికి పెను విఘాతం కలిగిస్తున్నాయని, ఉగ్రవాదానికి మద్దతుగా నిలుస్తున్న అన్ని దేశాలను ఉగ్ర హింసకు బాధ్యుల్ని చేయాలని BIMSTEC (The Bay of Bengal Initiative for Multi-Sectoral Technical and Economic Cooperation) దేశాలు పిలుపునిచ్చాయి. నేపాల్ రాజధాని ఖాట్మండులో ఆగస్టు 31న జరిగిన నాలుగో బిమ్స్‌టెక్ సదస్సులో 7 సభ్యదేశాలు ఈ మేరకు ఏకాభిప్రాయంతో ఖాట్మండు డిక్లరేషన్‌ను విడుదల చేశాయి. భారత్ నుంచి ప్రధాని మోదీ ఈ సమావేశానికి హాజరయ్యారు.

సదస్సు సందర్భంగా సభ్యదేశాలు మరియు భారత్ మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. బీహార్ లోని రక్సౌల్ నుంచి నేపాల్ రాజధాని ఖాట్మండు వరకు వ్యూహాత్మక రైలు మార్గం (strategic railway link) ను నిర్మించడానికి భారత్, నేపాల్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. 2018 ఏప్రిల్ లో నేపాల్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని మోదీ, నేపాల్ ప్రధాని కేపీ ఓలి శర్మ మధ్య ఈ మార్గం నిర్మాణంపై చర్చలు జరిగాయి. దీంతో పాటు ఇంధన రంగంలో బిమ్స్‌టెక్ సభ్యదేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి 'బిమ్స్‌టెక్ గ్రిడ్ ఇంటర్‌కనెక్షన్' ఏర్పాటుకు కూడా అవగాహనా ఒప్పందం కుదిరింది. అలాగే నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయ పరిసరాల్లో యాత్రికుల కోసం కొత్తగా నిర్మించిన 'భారత్ నేపాల్ మైత్రి ధరమ్‌శాల'ను నేపాల్ ప్రధాని ఓలితో కలిసి మోదీ ప్రారంభించారు. తదుపరి బిమ్స్‌టెక్ సదస్సుకు శ్రీలంక ఆతిథ్యమివ్వనుంది.

**ఖాట్మండు డిక్లరేషన్ ముఖ్యాంశాలు..**

► ఉగ్రభూతం, సీమాంతర నేరాలపై పోరాటానికి గట్టి ప్రయత్నాలు జరగాలి. సభ్య దేశాల మధ్య పరస్పర సహకారాన్ని ప్రోత్సహించే సమగ్ర విధానాలు అవలంబించాలి.

► సభ్య దేశాల పోలీసులు, నిఘా వర్గాలు, న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం పెంచాలి.

► హోం మంత్రులు, జాతీయ భద్రతా అధికారుల సమావేశాలు తరచుగా నిర్వహించాలి.

► పరస్పర ఆర్థికాభివృద్ధి నిమిత్తం బహుళ రంగాల్లో సభ్యదేశాల మధ్య అనుసంధానత పెరగాలి.

vyoma.net

vyoma.net

► అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలు న్యాయబద్ధంగా, అన్ని దేశాలకు ఒకే విధంగా వర్తించేలా ఉండాలి.

► దక్షిణ, ఆగ్నేయాసియాకు వారధిగా ఉన్న బిమ్స్‌టెక్‌ను ప్రాంతీయ సర్వతోముఖాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలి.

► అభివృద్ధి లక్ష్యాల సాధనకు పేదరికం పెద్ద అడ్డుగోడగా ఉంది. సుస్థిరాభివృద్ధికి 2030 ఎజెండాను అమలుచేయడానికి కృషి జరగాలి.

► వాతావరణ మార్పుపై అంతర ప్రభుత్వ నిపుణుల కమిటీ నియామకానికి అవకాశాలను పరిశీలించాలి.

► చివరగా, శాంతియుత, సుస్థిర, బలోపేత బిమ్స్‌టెక్ సాధనకు సభ్యదేశాలు కలసికట్టుగా పాటుపడాలి.

**బిమ్స్‌టెక్ నేపథ్యం**

దక్షిణాసియా, ఆగ్నేయాసియాలలోని ఏడు దేశాలు ఏర్పాటు చేసుకున్న అంతర్జాతీయ సంస్థ BIMSTEC. 1997, జూన్ 6న బ్యాంకాక్‌లో జరిగిన ఒక సమావేశంలో మొదట బంగ్లాదేశ్, ఇండియా, శ్రీలంక, థాయిలాండ్ ఎకనమిక్ కోఆపరేషన్ (బిస్టెక్) అనే కూటమిగా ఏర్పడ్డాయి. అదే ఏడాది డిసెంబర్‌లో మయన్మార్ అయిదో సభ్య దేశంగా చేరింది. ఆ తర్వాత ఈ కూటమి పేరును బిమ్‌స్టెక్‌గా మార్చారు. నేపాల్, భూటాన్‌లు 2003లో కూటమిలో చేరాయి.

**బిమ్స్‌టెక్ సభ్యదేశాలు**

భారత్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్

**టిట్ బిట్స్:**

ఏమిటి : నాలుగో బిమ్స్‌టెక్ సదస్సు 2018

ఎప్పుడు: ఆగస్టు 30 - 31, 2018

ఎక్కడ : ఖాట్మండు, నేపాల్

ఎవరు : భారత్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్

ఉమ్మడి పౌరస్మృతి అవసరం లేదు : న్యాయ కమీషన్ - National

దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వివాహం, విడాకులకు సంబంధించిన ఉమ్మడి పౌరస్మృతి (అందరికీ ఒకే చట్టం) అవసరం లేదని, అది అంత ఆమోద యోగ్యం కాదని కేంద్ర న్యాయ కమిషన్ అభిప్రాయపడింది. వివాహం, విడాకులు, జీవనభృతి, పురుషులు, మహిళలకు చట్టబద్ధ వివాహ వయస్సు తదితర అంశాలపై ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల్లో మార్పులు చాలా అవసరమని తెలిపింది. వివాహ వయసును స్త్రీ, పురుషులకు సమానంగా 18 ఏళ్లుగా మార్చాలని పేర్కొంది. ఈ మేరకు ఆగస్టు 31తో పదవీకాలం ముగిసిన నేపథ్యంలో 21వ న్యాయ కమీషన్ పౌరస్మృతిపై సంప్రదింపుల పత్రం (consultation paper) విడుదల చేసింది.

**న్యాయకమీషన్ అభిప్రాయాలు, సూచనలు**

- ఒక మహిళ సంపాదనతో నిమిత్తం లేకుండా విడాకుల సమయంలో ఆస్తిలో సమాన వాటా అందాలి. దీనికోసం హిందూ వివాహ చట్టం 1955, ప్రత్యేక వివాహ చట్టం 1954, పార్సీ వివాహ, విడాకుల చట్టం యాక్ట్ 1936, క్రైస్తవ వివాహ చట్టం 1972, ముస్లిం వివాహ రద్దు చట్టం 1939లను సవరించాలని పేర్కొంది.

- ప్రస్తుతం వివాహానికి పురుషుడికి 21 ఏళ్లు, మహిళకు 18 ఏళ్లు చట్టబద్ధ వయసుగా ఉంది. దీనికి ఇరువురికి సమానంగా 18 ఏళ్లకు మార్చాలి.

- మత సంప్రదాయాల ముసుగులో ట్రిపుల్ తలాఖ్, బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలు అమలుకాకుండా చూడాలి.

- పార్సీ మతానికి చెందిన మహిళ వేరే మతస్తుడ్ని వివాహం చేసుకుంటే వారసత్వ ఆస్తిలో ఆమెకు వాటా ఉండాలి. (ప్రస్తుతం అలా చేసుకున్న వారికి ఆస్తిలో వాటా ఇవ్వరు)

- ప్రభుత్వాన్ని విమర్శించడం, లేదా ప్రభుత్వానికి సంబంధించిన ఏవైనా అంశాలతో విభేదించడం రాజద్రోహం కాదని, ఉద్దేశ పూర్వకంగా చట్టవిరుద్ధంగా, హింసాత్మకంగా ప్రభుత్వాన్ని కూలగొట్టే

vyoma.net

చర్యలకు పాల్పడితేనే రాజద్రోహంగా పరిగణించాలి. రాజద్రోహానికి సంబంధించిన ఐపీసీ సెక్షన్ 124ఏ ను సమీక్షించాలి. ఈ సెక్షన్‌ను బ్రిటన్ పదేళ్ల కిందనే రద్దు చేసింది.

రాజ్యాంగంలోని పార్ట్ 4లో ఉన్న ఆదేశిక సూత్రాల్లో భారతదేశంలో ఉమ్మడి పౌరస్మృతి గురించి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన అధికరణ 44. 2016 జూన్ 16న కేంద్ర న్యాయ శాఖ ఉమ్మడి పౌరస్మృతిపై నివేదిక అందించాలని 21వ న్యాయ కమీషన్‌ను కోరగా రెండేళ్ల అధ్యయనం అనంతరం భారతదేశంలోని కుటుంబ చట్టాలపై కేవలం సంప్రదింపుల పత్రంను మాత్రమే విడుదల చేసింది. ఈ కమీషన్ చైర్మన్ బల్బీర్ సింగ్ చౌహాన్.

**టిట్ బిట్స్:**

ఏమిటి : ఉమ్మడి పౌరస్మృతిపై న్యాయ కమీషన్ నివేదిక

ఎప్పుడు: ఆగస్టు 31, 2018

ఎక్కడ : ఢిల్లీ

ఎందుకు: కేంద్ర న్యాయశాఖ ఉమ్మడి పౌరస్మృతిపై నివేదిక ఇవ్వాలని కోరినందుకు

## తిరుపతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ప్రారంభం - Regional - AP

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్ రీసెర్చ్ (SVICAR) పేరుతో నిర్మించనున్న భారీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రతన్ టాటా తో కలిసి ఆగస్టు 31న శంకుస్థాపన (foundation stone) చేశారు. దాదాపు 376 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రిని 25 ఎకరాల్లో, రూ.600 కోట్ల అంచనా వ్యయంతో టాటా ట్రస్టు, అలమేలు చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. 2019 నాటికి మొదటిదశ పనులు పూర్తి చేసి ఓపీ సేవలు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

**టిట్ బిట్స్:**

ఏమిటి : శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్ రీసెర్చ్ నిర్మాణం ప్రారంభం

vyoma.net

ఎప్పుడు: ఆగస్టు 31, 2018

ఎక్కడ : తిరుపతి, ఆంధ్రప్రదేశ్

ఎవరు: టాటా ట్రస్టు, అలమేలు చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా

## ఇండియన్ బ్యాంక్స్ అసోషియేషన్ చైర్మన్‌గా సునీల్ మెహతా - Persons in News - Appointments

ఇండియన్ బ్యాంక్స్ అసోషియేషన్ చైర్మన్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ మెహతా ఎంపికయ్యారు. ఐబీఏ డిప్యూటీ చైర్మన్‌గా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ దీన బంధు మొహపాత్ర ఎంపికయ్యారు. ఈ మేరకు 2018-19 సంవత్సర కాలానికి వీరిని ఎంపిక చేసినట్లు ఐబీఏ నిర్వహణ కమిటీ ప్రకటించింది. ప్రస్తుతం ఎస్‌బీఐ చైర్మన్ రజనీస్ కుమార్, ఫెడరల్ బ్యాంక్ ఎండీ శ్యామ్ శ్రీనివాసన్ డిప్యూటీ చైర్మన్‌లుగా ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

ఏమిటి : ఇండియన్ బ్యాంక్స్ అసోషియేషన్ చైర్మన్ నియామకం

ఎప్పుడు: ఆగస్టు 31, 2018

ఎవరు: సునీల్ మెహతా

## మొదటి త్రైమాసికం వృద్ధి రేటు 8.2 శాతం - Economy

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2018-19 మొదటి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి రేటు 8.2 శాతంగా నమోదైంది. ఏడాది కింద ఇదే త్రైమాసికంలో నమోదైన 5.6 శాతం కంటే ఇది 2.6 శాతం అధికమని, గత రెండేళ్లలో ఇదే అత్యధిక వృద్ధిరేటని కేంద్ర గణాంక శాఖ వెల్లడించింది. ఇదే కాలానికి చైనా వృద్ధిరేటు 6.7 శాతమే.

- 2011-12 స్థిర ధరల ప్రకారం దేశ జీడీపీ మొదటి త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధితో 31.18

కోట్ల (2017-18) నుంచి 33.74 లక్షల కోట్లకు చేరింది.

- 2011-12 స్థిర ధరల వద్ద మొదటి త్రైమాసికం గణాంకాలు స్థూల విలువ జోడింపు ప్రకారం 29.29 లక్షల కోట్ల నుంచి 8 శాతం వృద్ధితో 31.63 లక్షల కోట్లకు చేరాయి.

- తయారీ రంగం 13.5 శాతం, వ్యవసాయం 5.3 శాతం, నిర్మాణ కార్యకలాపాలు 8.3 శాతం, విద్యుత్, నీటి సరఫరా వంటి యుటిలిటీ సేవలు 7.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

- ఆర్థిక విశ్లేషనా సంస్థలు తొలి త్రైమాసికం వృద్ధి రేటును 7.2 నుంచి 7.6 శాతంగా అంచనా వేశాయి.

- 2017-18 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి) వృద్ధిరేటు 7.7 శాతం

- ఒక దేశ ఆర్థిక వృద్ధిని లెక్కించడానికి జీడీపీతో పాటు జీవీఏ ను కూడా వినియోగిస్తారు. ఒక దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువుల విలువనే జీడీపీ అంటారు. అయితే ఒక వస్తువుకు సంబంధించిన పన్నులు, సబ్సిడీలు అన్నీ కలుపుకొని లెక్కించేదే జీవీఏ.

టిట్ బిట్స్:

ఏమిటి : 2018-19 మొదటి త్రైమాసికం వృద్ధి రేటు అంచనా

ఎప్పుడు: ఆగస్టు 31, 2018

ఎవరు : కేంద్ర గణాంఖ శాఖ

ఎంత : 8.2 శాతం

vyoma.net

## వొడాఫోన్ ఐడియా కంపెనీ ఆవిర్భావం - Economy - Business

ప్రముఖ టెలికాం కంపెనీలు వొడాఫోన్, ఐడియా ల విలీనం పూర్తయింది. ఫలితంగా 40.8 కోట్ల మంది వినియోగదారులతో 'వొడాఫోన్ ఐడియా' అనే అతి పెద్ద టెలికాం సంస్థ ఆవిర్భవించింది. ఈ కంపెనీ 35 శాతం మార్కెట్ వాటాతో దాదాపు 1.6 లక్షల కోట్లు (23.2) బిలియన్ డాలర్లు విలువను కలిగి ఉంది. దీంతో దాదాపు 27 కోట్ల వినియోగదారులతో ఇప్పటిదాకా టాప్‌లో ఉన్న

భారతీ ఎయిర్‌టెల్ రెండో స్థానానికి పడిపోయింది. కొత్త సంస్థకు ఆదిత్యా బిర్లా గ్రూప్ అధిపతి కుమార మంగళం బిర్లా చైర్మన్‌గా, ముఖ్య కార్య నిర్వహణాధికారిగా బాలేష్ శర్మ వ్యవహరిస్తారు. ఇందులో వొడాఫోన్ కు 45.1 శాతం, ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు 26 శాతం వాటాలుంటాయి. వొడాఫోన్ 2007లో ఎస్సార్ గ్రూప్‌నకు చెందిన హచిసన్(Hutchison) ను కొనుగోలు చేసి భారత మార్కెట్‌లో ప్రవేశించింది.

టిట్ బిట్స్:

ఏమిటి : వొడాఫోన్ ఐడియా కంపెనీ ఆవిర్భావం

ఎప్పుడు: ఆగస్టు 31, 2018

ఎవరు : ఆదిత్యా బిర్లా చైర్మన్‌గా

ఎందుకు : వొడాఫోన్, ఐడియా ల విలీనం పూర్తయినందుకు

## ఓబీసీ జనగణన:

వచ్చే జనాభా లెక్కల్లో(2021) ఇతర వెనుకబడిన కులాల(ఓబీసీ) గణాంకాలను సేకరించాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లో ఓబీసీ గణాంకాలను చివరిసారిగా 1931లో బ్రిటీష్ వారి పాలనా కాలంలో సేకరించారు. ఆ గణాంకాల ప్రాతిపదికగానే ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండల్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను ఆధారంగా చేసుకొని 1989లో వీపీ సింగ్ ప్రభుత్వం కేంద్రంలో ఓబీసీ రిజర్వేషన్లను ప్రకటించింది. 2021 జనాభా లెక్కల సేకరణపై శుక్రవారం హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఓబీసీ గణాంకాలు సేకరించాలని నిర్ణయించినట్లు హోంశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

## టాలీవుడ్ మహిళా డైరెక్టర్ బి.జయ కన్నుమూత – Persons in News – Deaths

తెలుగు చిత్ర పరిశ్రమలో మహిళా డైరెక్టర్ అయిన బి. జయ ఆగస్టు 30 న హైదరాబాద్‌లో గుండెపోటు కారణంగా మరణించారు. 1964 జనవరి 11న జన్మించిన జయ చెన్నైలో ఎంఎ ఇంగ్లిష్, సైకాలజీ చదివారు. జర్నలిజం లో పీజీ డిప్లొమాతో 1986లో జర్నలిస్ట్ గా కెరీర్

ప్రారంభించారు. 2003లో చిత్ర పరిశ్రమలో ప్రవేశించి చంటిగాడు సినిమాను నిర్మించారు. ఆ త ర్వాత ప్రేమికులు, గుండమ్మగారి మనవడు, లక్ష్మి, వైశాఖం వంటి సినిమాలను తీశారు. ఆమె రాసిన ఆనందో బ్రహ్మ అనే షార్ట్ స్టోరీకి జాతీయ అవార్డును అందుకున్నారు.

టిట్ బిట్స్:

ఏమిటి : టాలీవుడ్లో మహిళా డైరెక్టర్ కన్నుమూత

ఎప్పుడు: ఆగస్టు 30, 2018

ఎవరు : బి.జయ

ఎక్కడ :హైదరాబాద్

ఎందుకు : గుండెపోటు కారణంగా

పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ ప్రారంభం – Economy – Banking

భారత తపాలా చెల్లింపుల బ్యాంక్ సేవలను ప్రధాని నరేంద్రమోదీ సెప్టెంబర్ 1న ఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 650 శాఖలు, 3250 యాక్సెస్ పాయింట్ల వద్ద సేవలు నేటి నుంచే ప్రారంభమయ్యాయి. 2018 డిసెంబర్ 31 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న 1.55 లక్షల పోస్టాఫీసుల్లో సేవలు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

**పోస్టల్ బ్యాంక్ ప్రస్థానం**

- భారత ప్రభుత్వం వందశాతం వాటాతో 2016 ఆగస్టులో బ్యాంక్ ఏర్పాటు.

- 2017 జనవరిలో చత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్, జార్ఖండ్ రాజధాని రాంచీల్లో పైలట్ శాఖ లు ప్రారంభం.

- 2017 అక్టోబర్‌లో బ్యాంకు ఎండీ, సీఈవోగా సురేశ్ సేథీ నియామకం

- దేశవ్యాప్తంగా పోస్టాఫీసుల సంఖ్య 1.55 లక్షలు

vyoma.net

vyoma.net

- గ్రామాల్లోని పోస్టాఫీసుల సంఖ్య 1.33 లక్షలు

- సేవింగ్స్ ఖాతాపై వడ్డీరేటు - 4 శాతం

**టిట్ బిట్స్:**

ఏమిటి : పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ ప్రారంభం

ఎప్పుడు: ఆగస్టు 31, 2018

ఎవరు : ప్రధాని నరేంద్ర మోదీ

ఎక్కడ : దేశవ్యాప్తంగా

ఎందుకు : గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలు అందించడానికి

ASIAN GAMES 2018:

ఏషియన్ గేమ్స్ 2018లో బాక్సింగ్‌లో భారత్ పంచ్ అదిరింది. పురుషుల లైట్ ఫ్లై 49 కేజీల విభాగంలో భారత బాక్సర్ అమిత్ పంగాల్ స్వర్ణ పతకం సాధించాడు. ఆద్యంతం ఆసక్తిర రేపిన ఫైనల్లో అమిత్ 3-2 తేడాతో రియో ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ విజేత దుస్మాతోవ్ హసన్‌బాయ్(ఉజ్బెకిస్తాన్)పై గెలిచి పసిడి గెలుచుకున్నాడు.

ఆసియా క్రీడల స్క్వాష్ చరిత్రలో తొలిసారి ఫైనల్‌కు చేరి చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టుకు స్వర్ణపతక పోరులో నిరాశే ఎదురైంది. శనివారం జరిగిన మహిళల ఫైనల్ పోరులో భారత జట్టు 0-2తేడాతో హాంకాంగ్ చేతిలో ఓటమి పాలైంది. ఫలితంగా రన్నరప్‌గా నిలిచి రజతంతో సరిపెట్టుకుంది. దీపికా పల్లికల్, జోష్న చిన్నప్ప, సునయనా కురువిల్లా, తాన్వి ఖన్నా బృందం ఆఖరి పోరులో పరాజయం చెందారు. దాంతో స్క్వాష్‌లో తొలిసారి స్వర్ణం అందుకునే అవకాశాన్ని భారత మహిళా జట్టు కోల్పోయింది.

vyoma.net


7 MONTHS CURRENT AFFAIRS
MAGAZINE(2018)
FLAT
40%
OFF
JAN-JUL 2018 CURRENT AFFAIRS
DETAILED ARTICLES ON IMPORTANT ISSUES
1100 PRACTICE BITS
USEFUL FOR SI, CONSTABLE, GR-I,GR-II, VRO
WWW.VYOMABOOKS.COM